శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు
వార్త

## మహాత్మ జ్యోతిరావు పూలే చిత్రపటానికి ఘన నివాళి



**నెల్లూరు సిటీ, ఏప్రిల్11, ప్రభాతవార్త** మహాత్మా జో ్యతిరావు పూలే 197వ జయంతి సందర్భంగా రాజ్యసభ సభ్యులు వైయస్ఆర్ కాంగ్రేస్ పార్టీ నెల్లూ రు జిల్లా అధ్యక్షులు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి పూలేచి త్రపటానిని పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. సామాజిక విప్లవోద్యమ పితామహులు, గొప్ప సంఘ సంస్కర్త మహాత్మా జ్యోతిరావు పూలే ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఎంపీ వేమిరెడ్డి పిలుపునిచ్చారు. బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం జ్యోతిరావు పూలే చేసిన సేవలు, సాధికారత కోసం చేసిన కృషినికొనియాడారు.

## పెద్దాసుపత్రిలో కోవిడ్‌పై మాక్‌డ్రిల్

**నెల్లూరు ఏప్రిల్ 11, ప్రభాతవార్త-వైద్యం** కరోనా మహమ్మారి మరోసారి విజృంభించినా దానిని ఎదుర్కొనేందుకు వైద్యశాఖ సర్వం సిద్ధం చేసింది. అందులో భాగంగా మంగళవారం పెద్దాసుపత్రిలో కరోనా రోగుల కోసం ప్రత్యేకించి వంద పడకల పల్మనాలజీ వార్డు వద్ద క్యాజువాలిటీ వద్ద మాక్‌డ్రిల్ నిర్వహించారు. 108, 104 వాహనాల ద్వారా కరోనా రోగి ఆసుపత్రికి వస్తే ఎలా అడ్మిట్ చేసుకోవాలో, ఎక్కడ బెడ్ కేటాయించాలో ఎవరెవరు అందుబాటులో ఉండాలో పరిశీలించారు. ప్రధానంగాఇ జగనన్న ప్రాణవాయువు ఆయిన ఆక్సిజన్ ప్లాంటును కేంద్ర ప్రభుత్వం ద్వారా నిర్మితమైన ఆక్సిజన్ ప్లాంటును, డీటైప్ సిలిండర్‌లను, వెంటిలేటర్లును ప్రభుత్వ పెద్దాసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ సిద్దానాయక్, డీఎంహెచ్‌ఓ డాక్టర్ ఎం.పెంచలయ్య, డీసీహెచ్ఎస్ అధికారి డాక్టర్ రమేష్‌నాథ్, ఆర్ఎంఓ డాక్టర్ కళారాణి, డాక్టర్ అరుణ్‌కాంత్ తదితరులు ఆసుపత్రిలోని కోవిడ్ వార్డుల్లో వసతులు పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జిల్లాలో కోవిడ్ కేసులను ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉన్నామన్నారు. గత అనుభవాల దృష్ట్యా ముందస్తు జాగ్రత్తలు చేపట్టామన్నారు. దండిగా వెంటిలేటర్లు, బెడ్లు ఇతర పరికరాలు సిద్ధంగా అందుబాటులో ఉంచామన్నారు. కోవిడ్‌కు సంబంధించి అన్ని రకాల మందులను రెడీగా ఉన్నాయని తెలిపారు. తగిన సిబ్బందిని, శానిటరీ వర్కర్లను ఏర్పాటు చేశామన్నారు. ఇప్పటికే ఇద్దరు కరోనా యాక్టివ్ కేసులు ఉన్నందున కేసులు ఉధృతి పెరగకుండా వారిని ఐసోలేషన్ చేశామన్నారు. ప్రజలు కూడా సమూహాల్లోకి వెళ్ళొద్దని కోరారు. తప్పనిసరిగా మాస్కులు వేసుకుని శానిటైజర్లు వినియోగిస్తూ తగిన రక్షణ చర్యలు చేపడితే కరోనా గురించి భయపడాల్సిన అవసరం లేదన్నారు. రోగులకు సంబంధించి ప్రభుత్వం ర్యాన్‌డమ్‌గా 200పరీక్షలు చేయమని ఆదేశాలు జారీ చేసిందని వెల్లడించారు. తాము అంతకన్నా ఎక్కువగా పరీక్షలు చేస్తున్నామన్నారు. ప్రజలు జలుబు, దగ్గు, జ్వరం లాంటి లక్షణాలు ఉంటే తక్షణమే కోవిడ్ పరీక్ష చేయించుకోవాలన్నారు. జిల్లాలో ఫీవర్ సర్వే చేపట్టామని పేర్కొన్నారు. ఫీవర్ కేసులను గుర్తించినప్పుడు వారందరికీ కరోనా పరీక్షలు చేయిస్తామన్నారు. జ్వరం ఉన్నవారు బయట తిరగకుండా ఇంటికే పరిమితం కావాలన్నారు. ఈ సమావేశంలో పలువురు వైద్యులు పాల్గొన్నారు.

## ఇఫ్తార్ విందులో పాల్గొన్న కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి

**నెల్లూరు ఏప్రిల్ 11, ప్రభాతవార్త-వైద్యం** నెల్లూరు రూరల్ నియోజకవర్గ పరిధిలోని 38వ డివిజను, టెక్కేమిట్టలోని మస్జిద్-ఏ-మహబూబియా మసీదులో మంగళవారం సాయంత్రం నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి.శ్రీధర్‌రెడ్డి ఇఫ్తార్ విందులో పాల్గొన్నారు. ఈ విందులో ఆయనతోపాటు సయ్యద్ సమీహుస్సేనీ, షేక్.షంషుద్దీన్, షేక్.రియాజ్, మసీద్ ప్రెసిడెంట్ అహ్మద్, అల్తాఫ్, ఫర్వేజ్, హమ్రాజ్, బాబు, గయాజ్, రఫి, బషీర్, అహ్మద్, సయుముద్దీన్, కరీముల్లా తదితరులు పాల్గొన్నారు.

## మహాత్మా బిరుదాంకితుడు పూలే




**నెల్లూరు ఏప్రిల్ 11, ప్రభాతవార్త-వైద్యం** మహాత్మా అన్న బిరుదును జ్యోతిరావుపూల నూట ఇరవై ఐదు ఏళ్ళ క్రితమే అందుకున్నారని తెలుగుదేశం పార్టీ టీడీపీ నెల్లూరు పార్లమెంటు అధ్యక్షుడు, నెల్లూరు రూరల్ నియోజకవర్గ ఇన్‌చార్జ్ షేక్.అబ్దుల్‌అజీజ్ పేర్కొన్నారు. మంగళవారం మహాత్మాజ్యోతిరావు పూలే జయంతిని పురస్కరించుకుని తెలుగుదేశం పార్టీ జిల్లా కేంద్ర కార్యాలయంలో అబ్దుల్‌అజీజ్ పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మనం మన బిడ్డలు, కుటుంబం, ఆస్తులు అంతవరకే ఆలోచనలను పరిమితం చేసుకున్నామని, మహాత్ములందరూ వారి కుటుంబంతోపాటు సమాజం కోసం నిస్వార్ధంగా పనిచేశారన్నారు. కాబట్టే వారు మహాత్ములైయ్యారన్నారు. ప్రపంచం అల్లకల్లోలం కావడానికి, ఆత్మీయత లేకుండా పోవడానికి కారణం కుల వివక్షతేనని కులం అనేది ఒక వైరస్ లాంటిదన్నారు. మనుషులందరూ ఒకటేనని అందరికి సమాజంలో గౌరవం దక్కాలని, ఆడ, మగ బిడ్డలకు తేడా ఉండకూడదని వారు మగవారితోపాటు సమాజంలో ముందుకు రావాలని పేర్కొన్నారన్నారు. అందుకు ఒకటే మార్గమని ఆస్తుల్లో వ్యత్యాసం ఉంటుందని, చదువు దగ్గర మాత్రం సమానత్వం ఉంటుందని, చదువుతో మాత్రమే సమానత్వం వస్తుందనే ఆలోచనతో 170 ఏళ్ళ నాడే పాఠశాలలను పూలే స్థాపించడం జరిగిందన్నారు. ఆయనతో కలిసి ఆయన సతీమణి సావిత్రిభాయి పూలే కూడా ఎన్నో సంస్కరణలను తీసుకొచ్చారన్నారు. నేటి రాజకీయాల్లో సంపాదనే ప్రధాన ధ్యేయంగా పనిచేస్తున్నారని, అలాంటి రాజకీయ నాయకులకు మద్దతు ఇవ్వకుండా ఉండాలని అప్పుడే దేశాభివృద్ధి సాధ్యం అవుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మామిడాల.మధు, పిట్టి.సత్యనాగేశ్వరరావు, ఖాధర్‌బాషా, కొండూరు.పాల్‌శెట్టి, ఊరందూరు.సురేంద్రబాబు, నన్నేసాహెబ్, దొడ్డపనేని.రాజానాయుడు, కనపర్తి.గంగాధర్, కొమారి.విజయ, గోడ.పద్మ, బాబుగౌడ్, రమేష్, నాసిన.శ్రీను, సివాచారి, సుబహాన్, ఉప్పు.భాస్కర్, నారా.శ్రీనివాసులునాయుడు, ప్రమీల, ఖజానా.బ్రహ్మయ్య తదితరులు పాల్గొన్నారు.

## మహాత్మా జ్యోతిరావుపూలే సేవలు చిరస్మరణీయం



**కావలి, ఏప్రిల్ 11 ప్రభాతవార్త** మహాత్మా జ్యోతిరావుపూలే సేవలు చిరస్మరణీయమని కావలి ఆర్డీవో శీనానాయక్ తెలిపారు. కావలి ఆర్డీవో కార్యాలయంలో మంగళవారం పూలే జయంతి వేడుకలు నిర్వహించారు. చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఆయన చేసిన సేవల్ని ఆర్డీవో కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## దేశం కోసం ప్రాణత్యాగం చేసిన కుటుంబంపై బిజెపి కుట్రలు తగదు



**కావలి, ఏప్రిల్ 11 ప్రభాతవార్త** దేశం కోసం ప్రాణత్యాగం చేసిన కాంగ్రెస్ పార్టీ ఇందిరాగాంధీ కుటుంబంపై భారతీయ జనతా పార్టీ చేస్తున్న కుట్రల్ని ప్రజలు తీవ్రంగా ఖండించాలని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ మస్తాన్‌వలి, నెల్లూరు జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చేవూరు దేవకుమార్‌రెడ్డిలు తెలిపారు. కావలి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జ్, ప్రముఖ న్యాయవాది చింతాల వెంకట్రావు అధ్యక్షతన మంగళవారం సాయంత్రం కావలి వైట్‌హౌస్ లాడ్జిలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో వారు మాట్లాడారు. బిజెపి కుట్రపూరితంగా కాంగ్రెస్ పార్టీ యువనేత రాహుల్ గాంధీని పార్లమెంటు సభ్యత్వం రద్దు చేసేందుకు పాల్పడిందన్నారు. ఇది దుర్మార్గపు చర్య అని దుయ్యబట్టారు. రాహుల్ గాంధీని ఎదుర్కొనే దమ్ము, ధైర్యం బిజెపికి లేదన్నారు. అందువల్లే కుట్రలకు పాల్పడుతున్నారన్నారు. అదాని 20 లక్షల కోట్ల రూపాయల బినామీ లావాదేవీలపై పార్లమెంటులో రాహుల్ గాంధీ ప్రశ్నించినందుకు ఈ దుర్మార్గానికి బిజెపి ఒడిగట్టిందన్నారు. రాహుల్ గాంధీపై ఉపసంహరించుకున్న కేసును బిజెపి మరలా తిరగదోడి రెండు సంవత్సరాలు జైలు శిక్ష పడేలా పథకం రూపొందించిందన్నారు. పార్లమెంటు సభ్యత్వాన్ని రద్దు చేసిందన్నారు. ఆయన నివసిస్తున్న బంగ్లాను కూడా ఖాళీ చేయించిందన్నారు. ఇవన్ని పరిశీలిస్తే గాంధీ కుటుంబంపై పథకం ప్రకారం బిజెపి దాడులు చేస్తుందని దుయ్యబట్టారు. రాహుల్ గాంధీ చేపట్టిన జోడో యాత్ర విజయవంతం కావడంతో బిజెపికి వణుకుపుట్టిందన్నారు. దీంతో దాడులకు దిగజారిందన్నారు. ప్రధానిగా నరేంద్ర మోడీ పరిపాలించే అర్హత లేదన్నారు. దేశం కోసం, ప్రజల అభ్యున్నతి కోసం కాంగ్రెస్ పార్టీ ఎన్నో సంస్కరణలు చేపట్టి పాటుపడిందన్నారు. కాంగ్రెస్ పార్టీ జిల్లా మహిళా అధ్యక్షురాలు లతారెడ్డి, అధికార ప్రతినిది తేలపల్లి సురేష్‌బాబు, పట్టణ అధ్యక్షులు అనుమాలశెట్టి వాసు తదితరులు పాల్గొన్నారు. ఈ సమావేశంలో భారత్‌జోడో యాత్రకు మద్దతుగా కావలి నుండి కాశ్మీర్ వరకు సైకిల్ యాత్ర ద్విగ్విజయంగా పూర్తి చేసిన కావలి వాసి కుంతూరు శ్రీనివాసులను ఘనంగా సత్కరించారు.

## నందిసేవ ఉత్సవంలో సంగమేశ్వరుడు

**సంగం ఏప్రిల్ 11 ప్రభాతవార్త** సంగంలోని కామాక్షితాయి సమేత సంగమేశ్వరుని బ్రహ్మోత్సవాలలో భాగంగా నందిసేవ ఉత్సవం అత్యంత వైభవంగా నిర్వహించారు. ఆనవాయితీ ప్రకారం పడమటిపాళెం గ్రామం నుండి స్వామివారికి గ్రామస్తులు పెద్ద ఎత్తున బాణాసంచిని కాలుస్తు ఉత్సవ సామాగ్రిని తీసుకొని వెళ్లారు. అనంతరం స్వామి వారి గ్రామోత్సవం కన్నులపండగగా నిర్వహించారు. పెద్ద ఎత్తున ప్రజలు పాల్గోని స్వామి వారిని దర్శించుకున్నారు. స్వామి వారి ఉత్సవం ముందు ఏర్పాటు చేసిన జ్యోతిలో భక్తులు పెద్ద ఎత్తున కర్పూరం వెలిగించారు. పడమటిపాళెం గ్రామస్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. కార ్యక్రమాలను ఆలయ ఇఒ ప్రసాద్, చైర్మన్ పెరుమాళ్ల రవీంద్రబాబు, కమీటి సభ్యులు పర్యవేక్షించారు. పూజా కార్యక్రమాలను ఆలయ ప్రధానార్చకులు గోపాలకృష్ణమూర్తి నిర్వహించారు.

# కలెక్టరేట్‌లో ఘనంగా మహాత్మా జ్యోతిరావు పూలే జయంతి



**నెల్లూరు అర్బన్, ఏప్రిల్11, ప్రభాతవార్త** మహాత్మ జ్యోతిబా పూలే 197వ జయంతి సందర్భంగా మంగళవారం ఉదయం కలెక్టరేట్‌లోని తిక్కన ప్రాంగణంలో ఏర్పాటు చేసిన మహాత్మ జ్యోతిబా పూలే చిత్రపటానికి ఇంచార్జ్ జిల్లా కలెక్టర్ ఆర్.కూర్మనాధ్, నెల్లూరు నగర మేయర్ పొట్లూరి స్రవంతి, జిల్లా రెవెన్యూ అధికారి వెంకట నారాయణమ్మ పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఇంచార్జ్ జిల్లా కలెక్టర్ కూర్మనాథ్ మాట్లాడుతూ, సమసమాజ స్థాపనకు కారణభూతులైన మహాత్మ జ్యోతిబా పూలే లాంటి మహనీయుల సేవలను గుర్తించుకొని ప్రభుత్వం వీరి జయంతిని రాష్ట్ర పండుగగా జరుపుకుంటున్నామన్నారు. ఎందరో మహనీయుల కృషి ఫలితంగా స్వాత ంత్ర్యం వచ్చిందని, ఆనాడు సమాజంలో అనేక రుగ్మతలు, దురాచారాలు నెలకొన్న పరిస్థితులలో వాటిని రూపుమాపేందుకు పూలే, డాక్టర్ డిఆర్ అందబేద్కర్ వంటి మహీనీయుల కృషివలన సమసమాజ స్థాపన జరిగి నేడు సమాజంలో మార్పు రావడం జరిగిందన్నారు. విద్యతోనే సమన్యాయం, అభివృద్ధి సాధ్యమని నమ్మిన మహాత్ముడు జ్యోతిబాపూలే అని పేర్కొన్నారు. మహిళా అభ్యున్నతికి, బాలికా విద్యావ్యాప్తికి వారుచేసిన కృషి స్ఫూర్తిదాయకమన్నారు. సమసమాజ స్థాపన కోసం, అణగారిన వర్గాల అభ్యున్నతి కోసంకృషి చేసిన మహనీయులు జ్యోతిబాపూలే అని, ఇలాంటి మహనీయులను గుర్తించుకొని వారిని స్ఫూర్తిగా తీసుకుని వారి ఆశయాలను భావితరాలకు అందించాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులచే నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలో ఎంతగానో ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి వెంకటనారాయణమ్మ, మెప్మా పిడి రవీంద్ర, కార్మికశాఖ డిప్యూటీ కమీషనర్ వెంకటేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

# జగనన్న విద్యాకానుక పంపిణీపై ప్రత్యేక దృష్టి



**కోవూరు ఏప్రిల్ 11 ప్రభాతవార్త** జిల్లాలో జగనన్న విద్యాకానుక పంపిణిపై ప్రత్యేక దృష్టి సారించి ప్రతి మండలంలో ఒక స్టాకు పాయింట్ ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకుంటున్నట్లు విద్యాశాఖ ఆర్‌జెడి సుబ్బారావు తెలిపారు. కోవూరులోని జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాల సమావేశ మందిరంలో మంగళవారం ఆయన మండలంలోని అన్ని పాఠశాల సిఆర్‌పిలతో ప్రత్యేక సమీక్ష నిర్వహించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు గతంలో మాదిరిగా కాకుండా ఈ సారి ప్రభుత్వం విద్యాకానుకలపై ప్రత్యేక దృష్టి పెట్టిందని అన్నారు. మండలానికి వచ్చిన 8 రకాల కానులలో మండలస్థాయిలో క్వాలిటి కంట్రోల్ బృందం ఏర్పాటు చేయడం జరిగిందని ఇందులో ఏఇ, ఏపిఎంలో ఉంటారని వీరు వీటిని పరిశీలించి నాణ్యతగా ఉంటేనే స్టాకు పాయింట్ తరలిస్తారని లేని పక్షంలో వాటిని సంబంధిత డీలర్‌కు రిటన్ చేయడం జరుగుతుందని అన్నారు. సిఆర్‌పిలు కూడా ఈ స్టాకు పాయింట్ ప్రాంతాలలో సభ్యులుగా ఉంటారని వారు ఈకానుకలు పంపిణి అయ్యేంతవరకు మండల విద్యాశాఖ పర్యవేక్షణలోనే ఉండాలని అన్నారు.

ముఖ్యమంగా వచ్చి ఈ విద్యాకానుకులను గతంలో మాదిరిగా కాకుండా ఆర్‌టిసి బస్సులు ఏర్పాటు చేసి వాటి ద్వారా మండలాలోని అన్ని పాఠశాలలకు పంపిణి చేసేలా చర్యలు తీసుకోవడం జరుగుతుందన అన్నారు. మండలంలోని ప్రతి స్టాకు పాయింట్ వద్ద ఈ పంపిణి పూర్తి అయ్యేంత వరకు రాత్రి వేళల్లో ఒక వాచ్‌మెన్ ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. పాఠశాల పునఃప్రారంభం రోజునే ఈ ఎనిమిది రకాల విద్యాకానుకాలు పాఠశాలకు పంపిణి చేయడమే ప్రధాన ఉద్దేశమని అన్నారు. ఈకార్యక్రమంలో మండల విద్యాశాఖాధికారులు రహీం, తిరిపాల్, ఇన్‌చార్జ్ ప్రధానోపాధ్యాయులు వసంత, పాఠశాల పిజికల్ డైరక్టర్ దేవిక, గీతా మాధురి ,సిఆర్‌పిలు ఉన్నారు.

# రెవెన్యూ సమస్యల పరిష్కారంపై ప్రత్యేక దృష్టి సారిస్తాం




**ఆత్మకూరు, ఏప్రిల్11ప్రభాతవార్త:** ఆత్మకూరు నియోజకవర్గంలో ఇప్పటివరకు ప్రజలు తెలిపిన ప్రతి రెవెన్యూ సమస్య పరిష్కారంపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నట్లు ఆత్మకూరు ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్‌రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం స్థానిక మున్సిపల్ కార్యాలయంలోని ఎంజిఆర్ సమావేశ మందిరంలో జిల్లా జాయింట్ కలెక్టర్ రోణంకి కూర్మానాథ్, ఆర్‌డిఒ ఎస్.కరుణకుమారిలతో కలిసి ప్రతి మండలానికి సంబంధించిన రెవెన్యూ సమస్యలపై ఆయన ప్రతేఏ్యకంగా సమీక్షా సమావేశం నిర్వహజంచారు. ఈసందర్భంగా ఎమ్మెలే ్య మేకపాటి విక్రమ్‌రెడ్డి మాట్లాడుతూ ఆత్మకూరు నియోజకవర్గంలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా సమస్యల కోసం నిర్వహిస్తున్న సర్వేలో అధికభాగం ప్రజలు రెవెన్యూ సమస్యలపైనే తమ దృష్టికి తీసుకువస్తున్నారని , ఇందుకు అన్ని మండలాల స్థాయి అధికారులతో ఒక వేదికగా ఈసమీక్ష నిర్వహించి సమస్యలపై జిల్లా ఉన్నతాధికారుల సమక్షంలోనే ఎన్ని రోజుల్లో పరిష్కరిస్తారో తెలియజేసేలా ప్రజలకు తెలుపుతున్నామన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి రైతులు ఎన్నో సంవత్సరాలుగా ఇబ్బందులు ఎదుర్కొంటున్న చుక్కల భూముల సమస్యలను పరిష్కరించేందుకు ఇటీవల జిఒ నెం163ను విడుదల చేశారని తద్వారా నెల్లూరుజిల్లాలో 47వేల ఎకరాల్లో చుక్కల భూముల బాధిత రైతుల సమస్యలకు పరిష్కారం లభిస్తుందన్నారు. తొలుత మండలాల వారీగా నిర్వహించిన సమీక్షలో సంగం మండలం జంగాల కండ్రిక, సిద్దీపురం, సంగం గ్రామాల నుండి పలువురు నాయకులు సమస్యలను విన్నవించగా ఎమ్మెల్యే వెంటనే పరిశీలించి పరిష్కరించాలని ఆర్‌డిఒను కోరారు. వెంటనే స్పందించిన ఆర్‌డిఒ తహసిల్దార్‌లకు పలు సూచనలు అందజేశారు. చేజర్ల మండలంలో పలువురు రైతులు సాదా బైనామా, ఆక్రమణల విషయమై ఎమ్మెల్యే దృష్టికి తీసుకొచ్చారు. సమస్యలను పరిష్కరిస్తామన్నారు. అప్పారావుపాళెం గ్రామ ముస్లిం మైనార్టీలకు శ్మశానానికి అరఎకరా భూమిని అందించాలని వైఎస్ఆర్‌సిపి నాయకుడు పెమ్మసాని శ్రీనివాసులు నాయుడు తెలియజేడంతో వెంటనే సర్వే చేసి వారికి భూమిని కేటాయించేలా చూడాలని ఎమ్మెల్యే అధికారులను ఆదేశించారు. రెవెన్యూ సమస్యల పరిష్కారమయ్యేంతవరకు ప్రతి నెల సమీక్షా సమావేశాలు నిర్వహించి అర్జీల పరిష్కారంపై కృషి చేస్తామని ఎమ్మెల్యే విక్రమ్‌రెడ్డి పేర్కొన్నారు. మర్రిపాడు, అనంత సాగరం మండలాలకు సంబంధించి త్వరలోనే మరోమారు రివ్యూ సమావేశం నిర్వహిస్తామని , రెవెన్యూ సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తున్నట్లు తెలిపారు.

## వీరజవాన్‌కు కడసారి వీడ్కోలు



**సీతారామపురం ఏ ప్రిల్ 11 ప్రభాతవార్త** సీతారామపురం గ్రామానికి చెందిన ఆర్మిజవాన్ మండ్ల ప్రసాద్ (42) లడఖ్‌లో విధులు నిర్వహిస్తు మంచుకొండలలో జారిపడి వైద్యశాలలో చికిత్స పొందుతు ఆదివారం మృతి చెందాడు. మండ్ల ప్రసాద్ 21 సంవత్సరాలుగా ఆర్మీలో పనిచేస్తున్నారు. వారి పార్ధివ దేహాన్ని స్వగ్రామమైన సీతారామపురంకి తీసుకొని వచ్చారు. ఘనంగా అంత్యక్రియలు నిర్వహించారు. నాయకులు, అధికారులు, గ్రామస్తులు కడసారి వీడ్కోలు పలికారు. సీతారామపురం శోకసముద్రంలో మునిగిపోయింది.

## కారు పల్టీలు కొట్టి ఒకరు మృతి

**కావలి రూరల్, ఏప్రిల్ 11 ప్రభాతవార్త** కావలి రూరల్ మండలం రుద్రకోట జాతీయ రహదారిపై పాలిటెక్నిక్ కళాశాల వద్ద కారు టైరు పంక్చర్ అయి పల్టీలో కొట్టడంతో ఒకరు మృతి చెందారు. కావలి రూరల్ పోలీసుల సమాచారం మేరకు బాపట్ల జిల్లా చీరాల సాల్మాన్ సెంటర్‌కు చెందిన గుంటూరు పద్మావతి, ఆమె భర్త వెంకట సుబ్బారావు. కుమారుడు శ్రీకాంత్, అడప యశ్వంతిలు రెండు రోజుల క్రితం నెల్లూరులో వుంటున్న పద్మావతి తల్లిదండ్రులు ఇంటికి వెళ్లారు. తిరిగి మంగళవారం కారులో స్వగ్రామానికి వెళ్తుండగా కావలి రూరల్ మండలం రుద్రకోట సమీపంలోని పాలిటెక్నిక్ కళాశాల వద్ద జాతీయ రహదారిపై కారు టైర్ పంక్చర్ అయి డివైడర్‌ని ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో గుంటూరు పద్మావతి (45) మృతి చెందింది. మిగిలిన వారిని 108లో కావలి ఏరియా వైద్యశాలకు తరలించారు.

## అందరి సంక్షేమం కోసం జగనన్న కృషి

**ఆత్మకూరు, ఏప్రిల్11ప్రభాతవార్త:** రాష్ట్రంలో ముఖ్యమంత్రి వైఎస్‌జగన్మోహన్‌రెడ్డి అందరి సంక్షేమం కోసం జగనన్న కృషి చేస్తున్నారని ఆత్మకూరు ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్‌రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం రాత్రి మున్సిపల్ పరిధిలోని 4వ వార్డులో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా ప్రతి ఇంటికి వెళ్ళి సంక్షేమ లబ్ధి కరపత్రాలను అందజేసి ప్రభుత్వం వారి కుటుంబానికి అందజేసిన సంక్షేమ పథకాలను లబ్ధిదారులకు వివరించారు.

ఈసందర్భంగా ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్‌రెడ్డి మాట్లాడుతూ ఆత్మకూరు నియోజకవర్గంలో తాను ఇప్పటివరకు 42సచివాలయాల్లో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించామని, కొత్తగా రాజకీయాల్లోకి వచ్చిన తన లాంటి వారికి ఇది మచి వేదికలా నిలిచిందన్నారు.
ప్రభుత్వం అందజేస్తున్న సంక్షేమ పథకాలను ప్రతి ఒక్కరికి వివరించేందుకు ఉదయం, సాయంత్రం వేళల్లో ప్రజలు ఇళ్ళవద్ద ఉండే సమయంలోనే కార ్యక్రమాన్ని నిర్వహిస్తున్నా మన్నారు.

ప్రతిపక్ష పార్టీ నాయకులు సెల్ఫీ చాలెంజ్‌లు గురించి చెబుతున్నారని, అర్బన్ ప్రనాంతాల్లో అభివృద్ధి జరగలేదని , ప్రజలను మాటలతో ప్రలోభ పెడుతున్నారని వారందరూ తమతో కలసి గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం ద్వారా అర్బన్ ప్రాంతాల్లో పర్యటిస్తే వైసిపి కి ప్రజల నుంచి లభించే ఆదరణ వారికి కూడా తెలుస్తుందన్నారు. ముఖ్యమంత్రి విద్యపై పెట్టిన పెట్టుబడితో ఇలాంటి ఫలితాలు వచ్చాయన్నారు. ఇలా సామాజికంగా, ఆర్థికంగా ప్రజలను అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తున్న ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి అన్నారు. ప్రతి ఒక్కరూ జగనన్న వెంటనే నడుస్తున్నారని పేర్కొన్నారు.

# ఒకే ప్రశ్నాపత్రంలో ఫిజికల్, బయెలాజికల్‌సైన్స్ ప్రశ్నల ముద్రణ

**-ప్రశ్నాపత్రాల ముదణపై విద్యార్థులకు అవగాహన కల్పించండి**

**-ఇన్విజిలేటర్లను ఆదేశించిన విద్యాశాఖ అధికారిణి గంగాభవాని**



**నెల్లూరు, ఏప్రిల్11 ప్రభాతవార్త-విద్య** నేడు 10వ తరగతి పరీక్షలు రాసేందుకు సిద్ధమైన విద్యార్థులు వారు రాయనున్న సైన్స్ ప్రశ్నాపత్రాలపై కొద్దిమేర అవగామన కలిగి ఉండాలని జిల్లా విద్యాశాఖ అధికారిణి గంగా భవాని పేర్కొన్నారు. మంగళవారం ఆమే విలేకరుల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమే మాట్లాడుతు సైన్స్ ప్రశ్నాపత్రం ముద్రరణలో ఒకే ప్రశ్నాపత్రంలో ఫిజికల్‌సైన్స్, బయోటాజికల్ సైన్స్ ప్రశ్నలను ముద్రించటం జరిగిందన్నారు. పశ్నాపత్రం భాగం-ఏలో లో 1నుండి 16 క్రమసంఖ్యవరకు ఫిజికల్ సైన్స్ ప్రశ్నలు, భాగం-బి లో క్రమసంఖ్య 17నుండి 33వరకు బయోలాజికల్ సైన్స్ ప్రశ్నలు ముద్రించటం జరిగిందన్నారు. జవాబులు రాసేందుకు విద్యార్థులకు 12పేజీలు ఉన్న విడివిడిగా గల ఓఎమ్ఆర్ షీట్‌లను ఒకే సారి అందించటం జరుగుతుందన్నారు. ఓఎమ్ ఆర్ షీలలో ఫిజికల్‌సైన్స్, బయోలాజికల్ సైన్స్ పేర్లు ముద్రించి ఉంటాయని, విద్యార్థులు దీనిని గమనించి ఫిజికల్ సైన్స్ జవాబు పత్రంలో ఫిజికల్ సైన్స్ సమాధానాలు, బయోలాజికల్ జవాబుపత్రంలో బయోలాజికల్ సైన్స్ జవాబులు మాత్రమే రాయాలని కోరారు. ఈ పరీక్షలు రాసే విద్యార్థులకు ఇన్విజిలేటర్లు ముందుగానే అవగాహన కల్పించి పరీక్షలు సజావుగా రాసేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## బోగోలులో ఘనంగా జ్యోతిరావుపూలే జయంతి



**బిట్రగుంట, ఏప్రిల్ 11 ప్రభాతవార్త** మండల కేంద్రమైన బోగోలులో మంగళవారం మహాత్మా జ్యోతిరా వుపూలే 196వ జయంతి వేడుకల్ని ఘనంగా నిర్వహించారు. బోగోలు అంబేద్కర్ విగ్రహం వద్ద జ్యోతిరా వుపూలే చిత్రపటాన్ని ఏర్పాటు చేసి పలువురు ప్రజాసంఘాల నాయకులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ప్రభుత్వ ఆయుర్వేద వైద్యాధికారి డాక్టర్ కె.చంద్రశేఖర్ హాజరై మాట్లాడుతూ ప్రపంచం అల్లకల్లోలంగా కులవివక్షతతో సతమతమవుతున్న రోజులలో కులవివక్షత రూపుమాపేందుకు విద్యలో మగ వారితో పాటు ఆడవారికి కూడా విద్యనభ్యసించేలా పూలే కుటుంబం పోరాటాలు చేసిందని తెలిపారు. ఈనాటి యువత వారి అడుగుజాడలలో నడిచి ఆదర్శంగా తీసుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జైభీమ్ సేవాదళ్ అధ్యక్షులు బత్తుల రవిచంద్ర, దళిత సంఘర్షణ సమితి జిల్లా అధ్యక్షులు ఎస్.మల్లి, కుందుర్తి శ్రీనివాసులు, మిట్టా మురళి, మిట్టా అశోక్, ఎస్.కె.నూరుద్దీన్, గడ్డా రమేష్, శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

**తహశీల్దార్ కార్యాలయంలో....** మండల తహశీల్దార్ కార్యాలయంలో కూడా జ్యోతిరావుపూలే జయంతి వేడుకల్ని నిర్వహించారు. కార్యాలయ ఆవరణలో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో ఇన్‌చార్జ్ తహశీల్దార్ జి.వెంకటేశ్వర్లు,కార్యాలయసిబ్బంది,రెవెన్యూకార్యదర్శులు పాల్గొనిజ్యోతిరావుపూలేకు ఘనంగా నివాళులర్పించారు.

## డిఎల్‌డివోచే సచివాలయాల ఆకస్మిక తనిఖీ



**బిట్రగుంట, ఏప్రిల్ 11 ప్రభాతవార్త** బోగోలు మండలంలోని ముంగమూరు, ఏనుగులబావి గ్రామ సచివాలయాలలో కావలి డివిజన్ అబివృద్ది అధికారిణి ఎస్.కనకదుర్గా భవానీ మంగళవారం ఆకస్మికంగా తని ఖీ చేశారు. సచివాలయాలలో నిర్వహించబడుతున్న స్పందన కార్యక్రమంతో పాటు ఉద్యోగుల హాజరు, ఎస్ డిజి సర్వే, తదితర అంశాలపై ఆమె ఆరా తీశారు. ఆమె వెంట మండల ఇవోపిఆర్‌డి శ్రీదేవి పాల్గొన్నారు.

## మండల ఇన్‌చార్జ్ తహశీల్దార్‌గా జి.వెంకటేశ్వర్లు

**బిట్రగుంట, ఏప్రిల్ 11 ప్రభాతవార్త** బోగోలు మండల ఇన్‌చార్జ్ తహశీల్దార్‌గా డిప్యూటీ తహశీల్దార్‌గా విధులు నిర్వహిస్తున్న జి.వెంకటేశ్వర్లను నియమిస్తూ జిల్లా కలెక్టర్ కార్యాలయం నుండి అధికారికంగా ఉత్తర్వులు అందాయి. ఇక్కడ పనిచేస్తున్న తహశీల్దార్ లక్ష్మీనారాయణను మనుబోలు మండలానికి గత రెండు రోజుల క్రిందట బదిలీ చేసిన విషయం విధితమే.

## ఘనంగా జ్యోతిరావుపూలే జయంతి వేడుకలు



**కొండాపురం, ఏప్రిల్ 11 ప్రభాతవార్త** మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మంగళవారం జ్యోతిరావుపూలే 196వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. జ్యోతిరావుపూలే చిత్రపటానికి ఉపాధ్యాయులు, విద్యార్థులు పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం ఉపాధ్యాయులు చల్లా చంద్రశేఖర్‌రెడ్డి మాట్లాడుతూ చదువులతోనే సమన్యాయం, అభివృద్ది సాధ్యమని నమ్మిన మహాత్ముడు జ్యోతిరావుపూలే అన్నారు. తన భార్య సావిత్రబాయి పూలేతో కలిసి మహిళలు, బాలికల విద్య కోసం ఆయన పాఠశాలను ఏర్పాటు చేశారన్నారు. జ్యోతిరావుపూలే సత్యశోధక్ సమాజ్ స్థాపించి అనేక కార్యక్రమాలు నిర్వ హించారన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## రవీంద్రభారతి పాఠశాలలో చిన్న పిల్లల స్నాతకోత్సవ వేడుకలు



**కావలి రూరల్, ఏప్రిల్ 11 ప్రభాతవార్త** కావలిలోని రవీంద్రభారతి పాఠశాలలో మంగళవారం చిన్నపిల్లల స్నాతకోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎస్‌యండి హాస్పిటల్ కాస్మటాలజిస్ట్, డెంటల్ సర్జన్ డాక్టర్ ఎస్.కె.ఆల్మాస్ హాజరయ్యారు. ఆమె చేతుల మీదుగా చిన్నపిల్లలకు స్నాతకోత్సవం, బహుమతులు అందజేశారు. అనంతరం విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమం అందరిని ఆకర్షించింది. ఈ కార్యక్రమంలో పాఠశాల డీన్ పి.శ్రీనివాసులురెడ్డి,ప్రిన్సిపాల్ సి.హెచ్.అర్చన చౌదరి, ఉపాధ్యాయులు, విద్యార్థులు, వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## సమసమాజం కోసం పోరాడిన మహోన్నత వ్యక్తి పూలే



**కోవూరు, ఏప్రిల్ 11 ప్రభాతవార్త :** కుల, లింగ వ్యవస్థకు వ్యతిరేకంగా సమసమాజం కోసం పోరాడిన మహోన్నత వ్యక్తి మహాత్మా జ్యోతిరావు పూలే అని జిల్లా టీడీపీ ప్రధాన కార్యదర్శి వెంకటేశ్వర్లురెడ్డి కొనియాడారు. కోవూరులోని టీడీపీ కార్యాలయంలో మంగళవారం ఆ మహనీయుని 197వ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహాత్మా జ్యోతిరావు పూలే ఆశయాలను అమలు చేసి చూపించిన పార్టీ టీడీపీయేనని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు విజయ్ సత్యనారాయణరెడ్డి, రవికుమార్, గోపాల్, మురళీకృష్ణారెడ్డి, విజయ్, శ్రీహరి, నాసిర్, వేణు, వెంకటేశ్వర్లు, నిరంజన్‌రెడ్డి, రమణయ్య, తదితరులు ఉన్నారు

## వైభవంగా పల్లకి సేవ

**,కోవూరు, ఏప్రిల్ 11 ప్రభాతవార్త :** కోవూరులో వెలసి ఉన్న శ్రీ వీరాంజనేయ స్వామి దేవస్థానంలో కార్తీక మాస మంగళవారం సందర్భంగా ఆలయంలో స్వామివారికి ఆలయ ప్రధాన అర్చకులు నాగరాజాచార్యుల ఆధ్వర్యంలో అభిషేక పూజలను సాంప్రదాయబద్దంగా నిర్వహించారు. అనంతరం నాగవల్లి పత్రాలతో ప్రత్యేక పూజలు చేపట్టారు. అనంతరం స్వామివారికి పల్లకి సేవ కార్యక్రమాలను కన్నులపండువగా నిర్వహించారు. . ఈ కార్యక్రమంలో రుత్వికులు సుబ్బయ్య స్వామి, నందకుమార్ స్వామి, భక్తులు ఉన్నారు.

## వాసవీ సత్రాల అధ్యక్షులు దేవకిని సత్కరించిన కావలి అనుమాలశెట్టి



**కావలి, ఏప్రిల్ 11 ప్రభాతవార్త** వాసవీ సత్రాల అధ్యక్షులుగా రెండో సారి ఎంపికైన దేవకి వెంకటేశ్వర్లను కావలి వాసవీ క్లబ్ వనితా లెజండ్స్ అధ్యక్షురాలు అనుమాలశెట్టి కామాక్షి దుశ్శాలువతో సత్కరించి పూలబొకె అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ప్రకాశం జిల్లా కనిగిరిలో దేవకి వెంకటేశ్వర్లకు జరిగిన సత్కార సభలో ఆమె పాల్గొని అభినందించి మాట్లాడారు.

## మహాత్మాజ్యోతిరావు పూలేకు ఘన నివాళులు



**కోవూరు, ఏప్రిల్ 11 ప్రభాతవార్త :** కోవూరు, ఏప్రిల్ 11 ప్రభాతవార్త : బడుగు బలహీన వర్గాల అభివృద్ధి కోసం కృషి చేసిన సామాజిక తత్వవేత్త విద్యాభివృద్ధి కోసం కృషి చేసిన మహోన్నత వ్యక్తి మహాత్మా జ్యోతిరావు పూలే అని రాష్ట్ర వ్యవసాయ సలహా మండలి సభ్యులు నిరంజన్‌బాబురెడ్డి, ఏఎంసీ చైర్మన్ రాధాకృష్ణారెడ్డిలుతెలిపారు. కోవూరులోని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మంగళవారం ఆ మహనీయుని 197వ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో నేతల్టి,జెడ్పీటీసీ సభ్యురాలు కె. శ్రీలత,,సొసైటీ చైర్మన్ ఆర్. మల్లికార్జున్‌రెడ్డి, మండల పరిషత్ ఉపాధ్యక్షుడు నరసింహులురెడ్డిపార్టీ మండల కన్వీనర్ ఎన్. సుబ్బారెడిమండల వ్యవసాయ సలహ కమిటీ చైర్మన్ నీలపరెడ్డి హరిప్రసాద్‌రెడ్డి మండల సచివాలయాల కన్వీనర్ కె. ప్రసాద్,సర్పంచ్‌లు జిల్లా చేనే త విభాగం అధ్యక్షుడు పన్నెం సుధాకర్ , విజయ, లక్ష్మికుమారి అత్తిపల్లి అనూప్‌రెడ్డి, ఎం. చిరంజీవి, అం జన్‌రావు, వెంకటరమణారెడ్డి, తదితరులు ఉన్నారు.

## జగనన్న గోరుముద్ద పథకం ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలి



**కోవూరు, ఏప్రిల్ 11 ప్రభాతవార్త :**రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలలో ప్రవేశపెట్టిన .జగనన్న గోరుముద్ద పథకం విద్యార్థులకు ఎంతో ఉపయోగకరమని దానిని ప్రతి ఒక్కరూ పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకోవాలని విద్యాశాఖ అధికారి సుబ్బారావు అన్నారు. కోవూరులోని జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాలలో మంగళవారం మధ్యాహ్న భోజన పతకాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఈ పాఠశాలలోని మధ్యాహ్న భోజన పథకం ఏజెన్సీ జిల్లాలోని ఏ పాఠశాలలో లేని విధంగా మెనూలో లేని పచ్చడి, వడియాలు కూడా విద్యార్థులకు అందించడం అభినందనీయమన్నారు. ఇటువంటి స్ఫూర్తిని ఏజెన్సీలు తీసుకోవాలన్నారు. అనంతరం విద్యార్థులతో జగనన్న గోరుముద్దపై అడిగి తెలుసుకున్నారు.

## వాట్సాప్ లేఖలతో పోరాటానికి శ్రీకారం

**నెల్లూరు ఏప్రిల్ 11, ప్రభాతవార్త-వైద్యం** బారాషాహిద్ దర్గా అభివృద్ధి, మసీదు నిర్మాణం కోసం జీవోను విడుదల చేసి తొమ్మిది నెలలు గడచినా నిధులు విడుదల కాక, పనులు ఆగిపోయే పరిస్థితి నుంచి పనులు జరిగేలా తక్షణమే నిధులు విడుదల చేయాలని, ఆర్థిక శాఖ అనుమతి ఇవ్వాలని కోరుతూ నేటి నుండి మాసం పాటు వాట్సాప్, జాబుల ద్వారా విజ్ఞాపనలు అందించే పోరాటానికి శ్రీకారం చుడుతున్నానని నెల్లూరు రూరల్ నియోజకవర్గ ఎమ్మెల్యే కోటంరెడ్డి.శ్రీధర్‌రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం కేవిఆర్ పెట్రోల్ బంకు సమీపంలో ఉన్న శ్రీధర్‌రెడ్డి ఆయన కార్యాలయంలో మైనార్టీ నేతలతో ప్రత్యేక సమీక్షా సమావేశం నిర్వహించారు. మంగళవారం ఉదయం 10గంటల నుండి నెలరోజులు చేపట్టనున్న కార్యక్రమానికి చేయాల్సిన పనులపై నేతలకు దిశ నిర్దేశం చేశారు. ఆర్థికశాఖామంత్రి అనుమతి ఇవ్వనందువల్ల రూ.7.5కోట్లతో మసీదు నిర్మాణం కోసం నాలుసార్లు టెండర్లు పిలిచినా ఒక్క కాంట్రాక్టర్ కూడా టెండర్ దాఖలు చేయలేదని శ్రీధర్‌రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. నేడు దర్గాలో జరుగుతున్న అభివృద్ధి పనులు ఆగిపోయే ప్రమాదం ఉందన్నారు. అందుకే రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన జివో మేరకు రూ.15కోట్లు నిధులు విడుదల చేస్తూ, ఆర్థికశాఖ అనుమతి ఇవ్వాలని ఆయన ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. రాబోయే నెల రోజుల్లో ఈ జిల్లా నుండి లక్ష మంది చేత ముఖ్యమంత్రి కార్యాలయానికి వాట్సాప్, జాబుల ద్వారా విజ్ఞాపనలు అందిస్తామన్నారు. ఈ విషయంపై హైకోర్టును కూడా ఆశ్రయించబోతున్నట్లు ఎమ్మెల్యే కోటంరెడ్డి వెల్లడించారు.

## టీడీపీతోనే బీసీల అభివృద్ధి సాధ్యం



**నెల్లూరు ఏప్రిల్ 11, ప్రభాత వార్త- వైద్యం** తెలుగుదేశం పార్టీ డీఎన్ఏలోనే బీసీల అభివృద్ధి ఇమిడి ఉందని అందులో ఏలాంటి అతిశయోక్తి లేదని తెలుగు దేశం పార్టీ రాష్ట్ర బీసీ సెల్ ఉపాధ్యక్షుడు ధర్మవరం. సు బ్బారావు పేర్కొన్నారు. మహా త్మా జ్యోతిరావు పూలే జయంతి సందర్భంగా మంగళవారం నగరంలోని మిని బైపాస్ రోడ్డులో ఉన్న మహాత్మాజ్యోతిరావుపూలే విగ్రహానికి ధర్మవరం పూలమాల వేసి ఘనంగా నివాళుల ర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీసీలకు గుర్తింపు తీసుకొచ్చిందే టీడీపీ అని అన్నారు. నాలుగేళ్ళ వైసీపీ పాలనలో బీసీలను జగన్ అణగతొ క్కాడన్నారు. అర్ధరాత్రుల్లో బెడ్ రూముల్లో దూరి టీడీపీ రాష్ట్ర మహిళా ప్రధాన కార్యదర్శి కళ్యాణిని అరెస్టు చేసి తెలుగుతల్లి తలదించుకునేలా మహిళలపై అరాచకాలకు వైసీపీ పాల్పడుతోందన్నారు. ఇలాంటి దురాగతాలకు చరమగీతం పాడాలంటే టీడీపీకి ఓటు వేసి గెలిపించుకోవాల్సిన అవసరం ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. బీసీలకు రక్షణకు బలమైన చట్టాలు తేవాలంటే అది టీడీపీతోనే సాధ్యమన్నారు. బీసీ నాయ కులు బాల క్రిష్ణచౌదరి, డాక్టర్ గణేష్‌కుమార్, కంచి.మల్లిఖార్జు నరెడ్డి,ఖజానా.బ్రహ్మయ్య, కోటపాటి.రాజ, తిరుపతి రాజు, అద్దంకి.చంద్రశేఖర్,సీమకుర్తి. వెంకటేశ్వర్లు, మన్నార్‌స్వామి, నామూరు.గోపి, కరిముల్లా, పోలినేని.నాగేశ్వరరావు, రాజుపాళెం.శ్రీను పాల్గొన్నారు.

## పూలే జీవితం ఆదర్శనీయం



**నెల్లూరు ఏప్రిల్ 11, ప్రభాతవార్త-వైద్యం** మహాత్మాజ్యోతిరావుపూలే జీవితాన్ని ప్రతి ఒక్కరు ఆదర్శంగా తీసుకుని దేశాభ్యున్నతికి కృషి చేయాలని తెలుగుదేశం పార్టీ నగర నియోజ కవర్గ తెలుగుమహిళా అధ్యక్షు రాలు కప్పిర.రేవతి అన్నారు. జ్యోతిరావుపూలే జయంతిని పురస్కరించుకుని నగరంలో సంతపేటలో ఉన్న ఉషోదయ ఫౌండేషన్ వ్యవస్థాపకురాలు చక్రాల.ఉష, రేవతి ఆధ్వర్యంలో పూలే 197వజయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ వేడుకల్లో భాగంగా పాఠశాల ఉపాధ్యాయులను తెలుగుదేశం పార్టీ నాయకులు కప్పిర.శ్రీనివాసులు సంఘసంస్కర్తలైన ఉపా ధ్యాయులు వేణు, హసీఫ్, లలితలను శాలువాలను కప్పి, పూలమాలలు వేసి ఘనంగా వారిని సన్మానించారు. మాట్లాడుతూ జ్యోతిబాపూలే బడుగు, బలహీనవర్గాల అభ్యున్నతికి ఎనలేని కృషి చేశాడన్నారు. మహిళల విద్య కోసం ఆయన ఆయన సతీమణి సావిత్రిభాయిపూలే సేవలు మరువలేవని కొనియాడారు. సమసమాజ స్థాపనే ధ్యేయంగా ఆయన పనిచేశారన్నారు. వారి జీవితం దేశ ప్రజలకు ఆదర్శమన్నారు. లాజర్, ప్రభాకర్, దాసు, శ్రీను, బెన్ని, ఉపాధ్యాయులు, మహిళలు పాల్గొన్నారు.

## జ్యోతిరావుపూలేకు భారతరత్న అవార్డు ప్రకటించాలి



**కావలి, ఏప్రిల్ 11 ప్రభాతవార్త** మహాత్మా జ్యోతిరావుపూలేకు భారతరత్న అవార్డును భారత ప్రభుత్వం ప్రకటించాలని ఎమ్మార్పీఎస్ నాయకులు డిమాండ్ చేశారు. మందకృష్ణ ఆదేశాల మేరకు ఎమ్మార్పీఎస్ కావలి పట్టణ అధ్యక్షులు చేవూరు కిరణ్‌కుమార్ ఆధ్వర్యంలో మంగళవారం కావలి పట్టణ జాతీయ రహదారిపై వున్న పూలే విగ్రహం వద్ద జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో ఎంఇఎఫ్ జాతీయ ఉప అధ్యక్షులు మందా వెంకటేశ్వర్లు మాదిగ మాట్లాడారు. ఎమ్మార్పీఎస్ సీనియర్ నేతలు చేవూరు ప్రసాద్ మాదిగ, ప్రసాద్, మనోజ్,ఎంఎస్‌పి మహిళా విభాగం నెల్లూరు జిల్లా అధ్యక్షురాలు జానకి, ఎంఎస్‌పి నియోజకవర్గ ఇన్‌చార్జ్ అక్కిలిగుంట ఏసురత్నం, ఎంఎస్‌పి మండల అధ్యక్షులు కత్తి శివయ్య, ఎమ్మార్పీఎస్, ఎంఎస్‌పి, ఎంఇఎఫ్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## మానమ్మకం నువ్వే జగన్- మాభవిష్యత్ నువ్వే జగన్



**బుచ్చి ఏప్రిల్ 11 ప్రభాతవార్త** బుచ్చిరెడ్డిపాలెం నగరపాలక పంచాయితీలోని 11 వార్డులో వార్డుమెంబర్ రాచూరు సత్యనారాయణ,మండల యువజన అధ్యక్షులు చిరమణ సురేష్,బిట్రగుంట సురేష్ ఆధ్వర్యంలో మానమ్మకం నువ్వే జగన్- మాభవిష్యత్తు నువ్వే జగన్ అనే కార్యక్రమాన్ని ముమ్మరంగా నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతుకోవూరు శాసనసభ్యులు నల్లపరెడ్డి ప్రసన్నకుమార్‌రెడ్డి నేతృత్వంలో ఈకార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు.ఎక్కడికి వెళ్లిన ప్రజలు ఆదరిస్తున్నారని వారు తెలిపారు. మరోసారి జగన్‌మోహన్‌రెడ్డి ముఖ్యమంత్రిగా రావాలని ప్రజలు కాంక్షిస్తున్నారని ఆమె తెలిపారు.ఈ సందర్భంగా ప్రతి ఇంటి వద్దకు వెళ్లి ఇంటికి స్టికర్ వేసి,వారి సెల్‌పోన్‌కి కూడా స్టికర్ అంటించి ముమ్మరంగా ఈకార్యక్రమాన్ని నిర్వహించారు.

## తుఫాన్‌నగర్‌లో మద్యం, పేకాట స్థావరంపై సెబ్ దాడులు




**కావలి, ఏప్రిల్ 11 ప్రభాతవార్త** కావలి పట్టణ తుఫాన్‌నగర్ బీరువాల ఫ్యాక్టరీ వెనుకాల చెట్ల మధ్యలో వున్న మద్యం షెల్టర్ స్థావరంపై కావలి స్పెషల్ ఎన్‌ఫోర్స్‌మెంట్ బ్యూరో (సెబ్) సర్కిల్ ఇన్స్‌పెక్టర్ కె.శ్రీనివాసరావు ఆధ్వర్యంలో మంగళవారం ఆకస్మిక దాడులు నిర్వహించారు. ఈ దాడులలో తుఫాన్‌నగర్‌కు చెందిన ముగ్గురు వ్యక్తుల్ని అరెస్ట్ చేశారు. వారి వద్ద వున్న 2 వేల 900 రూపాయల నగదు,మూడు సెల్‌ఫోన్లు, రెండు సెట్ల పేకాట ముక్కలు స్వాధీనం చేసుకున్నారు. ఈ దాడులలో కావలి సెబ్ స్టేషన్ సిబ్బంది శ్రీధర్, రఘు, గురవయ్య, శ్రీహరిలు పాల్గొన్నారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## ఘనంగా జ్యోతిరావు పూలే జయంతి వేడుకలు




**కోవూరు ఏప్రిల్ 11 ప్రభాతవార్త** కోవూరులోని ప్రధాన రహదారి వద్ద ఉన్న డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహం ప్రాంతంలో మంగళవారం మహాత్మజో ్యతిరావు పూలే 197 వ జయంతి సందర్భంగా ఆయన చి త్రపటానికి కోవూరు నియోజకవర్గ బిఎస్‌పి ఆధ్వర్యంలో పూలమాల వేసి ఘన నివాళులర్పించారు. అటువంటి మహనీయుడ్ని ప్రతి ఒక్కరు ఆదర్శంగా తీసుకోవాలని బిఎస్‌పి జిల్లా నాయకులు కె అశోక్ పిలుపునిచ్చారు.ఈనెల 14 వ తేదిన డాక్టర్ అంబేద్కర్ జయంతి వేడుకలను నియోజకవర్గం మొత్తం ఘనంగా నిర్వహించాలని ఈ సందర్భంగా ఆయనపేర్కున్నారు.ఈకార్యక్రమంలో పార్టీనాయకులు అనీల్ ,మురళీకృష్ణ,ప్రభుదాసు వెంకన్న,తిరిపాలు,సురేష్,రాజేష్ తదితరులున్నారు.

## సీమాంధ్ర,మన ఎం.ఆర్.పి.ఎస్ ఆద్వర్యంలో ఘనంగ జ్యోతిరావుపూలే జయంతివేడుకలు



**నెల్లూరు టౌన్,ఏప్రేల్11 ,ప్రభాతవార్తః** సీమాంధ్ర ఎం.ఆర్.పి.ఎస్, వ్యవస్తాపక రాష్ట్ర అధ్యక్షులు పందిటి సుబ్బ య్య,మన ఎం.ఆర్. పి.ఎస్ వ్యవస్తాపక వర్కింగ్ ప్రసిడెంట్ పల్లాల శ్రీనివాసులు సంయుక్త ఆద్వర్యలో మంగళవారం మహాత్మా జ్యోతిరావుపూలే 197వ జయంతి వేడుకలు ఘనంగ జరిగాయి.నెల్లూరు నగరంలోని మినీ బైపాస్‌రోడ్ బాలాజీనగర్ .విజయమహల్‌గేట్,ఆత్మకూరు బస్టాండ్‌రోడ్ చౌరస్తాలో వున్న మహాత్మా జ్యోతిబాపూలే దంపతుల విగ్రహాలకు ఎం.ఆర్.పి.ఎస్ నాయకులు పూలమాలలువేసి ఘనంగ నివాళులు అర్పించారు.ఈసందర్బంగ ఎం.ఆర్.పి.ఎస్ నాయకులు మాట్లాడుతు సమాజంలో రుగ్మతలను పారద్రోలేందుకు పూలే తన చివరిస్వాస వరకు పోరాటంచేశారని ప్రశంశించారు.స్త్రీవిద్యకు ఎంతో ప్రాము ఖ్యత కల్పించి తన సతీమణిని ముందుగ విద్యను అందించి తద్దారా ఆమెనుదేశంలోనే తొలి మహిళా ఏపా ద్యాయురాలిగ చేసి మహిళా విద్యకు శ్రీకారంచుట్టిన ఘనత పూలేకే దక్కుతుందని ప్రశంశించారు.అలాగే అణగారిన వర్గాల అభివృద్ధికి అమర్నిశలు పూలే కృషిచేశారని పేర్కొన్నారు.యువత ఆయనను ఆదర్శంగ తీసుకొని ఆయన ఆశయ సాధనకోసం కృషిచేయాల్సిన ఆవశ్యకత ఎంతైనావుందని అన్నారు. జాలాది శ్రీనివాసులు, సాల్మా న్,పలువురు సీమాంధ్ర,మన ఎం.ఆర్.పి.ఎస్ నాయకులు కార్యకర్తలు పోల్గొన్నారు.

## మహత్మ జ్యోతిరావుపూలేకు ఘనంగ నివాళులర్పించిన శ్రీహరిరావు



**నెల్లూరు టౌన్,ఏప్రేల్11,ప్రభాతవార్తః**మహాత్మా జ్యోతిరావుపూలే 197వ జయంతి వేడుకలను పుర ష్క రించుకొని బి.సి సంక్షేమ సంఘం జిల్లా అధ్య క్షులు పలమాలశ్రీహరిరావు ఘనంగ నివాళులు అ ర్పించారు .మంగళవారం నెల్లూరు నగరంలోని బా లాజీ నగర్,విజయమహల్‌గేట్ చౌరస్తాలో వున్న మ హాత్మా జ్యోతిరా వుపూలే విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగ నివాళులర్పించారు.ఈసందర్బంగ ఆయన మాట్లాడుతు బల హీన వర్గాల అభివృద్ధికి అంటరాని తనం, వివక్షతను దూరంచేసి స్త్రీవిద్యను ప్రోత్స హించిన ఘనత జ్యోతి రావుపూలేకే దక్కు తుందని ప్రశంశించారు.సమసమాజ స్తాపనకోసం అహర్నిశలు కృషిచేయడంతోపాటు ఎన్నో ఒడిదుడుకులు ఎదుర్కొన్నప్పటికి తన ఆశయసాధనకోసం ఒక్క అడుగుకూడా వెనుకకువేయని మహో న్నతుడు జ్యోతిరా వుపూలేఅని అన్నారు.ఈకార్యక్రమంలోబి.సి సంక్షేమసంఘం మహిళా విభాగం జిల్లా అధ్య క్షురాలు విజ యమ్మ,జనరల్ సెక్రటరి మాల్యాద్రి,సి.టి ప్రసిడెంట్ పులుసు వాసు,కోవూరు నియోజకవర్గ ప్రస డెంట్ గోపా ల్,ఉదయగిరి ప్రసిడెంట్ రాజు,బి.సి సంక్షేమసంఘం ఎంప్లాయిస్ విభాగం ప్రసిడెంట్ సుంకు వెంకటేశ్వర్లు,తదితర బి.సి సంక్షేమసంఘం నాయకులు కార్యకర్తలు పెద్దఎత్తున పోల్నొని పూలే విగ్రహానికి పూలమాలలువేసి ఘన నివాళులు అర్పించారు.

## బోగోలులో ముమ్మరంగా మా నమ్మకం నువ్వే జగనన్న కార్యక్రమం



**బిట్రగుంట, ఏప్రిల్ 11 ప్రభాతవార్త** బోగోలు మండలంలో కావలి ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి ఆదేశాల మేరకు పార్టీ అధిష్టానం కార్యక్రమంలో భాగంగా తలపెట్టిన మా నమ్మకం నువ్వే జగనన్న అనే కార్యక్రమం ఊపందుకుంది. ఈ నెల 7వ తేది నుండి ప్రారంభించిన ఈ కార్యక్రమం మండలంలోని అన్ని సచివాలయాల పరిధిలో సచివాలయ కన్వీనర్లు, గృహ సారధులు, గ్రామ వాలంటీర్లు, పార్టీ నేతలతో ప్రతి ఇంటికి వెళ్లి గడిచిన నాలుగు సంవత్సరాల కాలంలో పార్టీ చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలు, గత ప్రభుత్వంలో పనితీరు ఏ విధంగా వుంది, జగనన్న ప్రభుత్వంలో ప్రభుత్వ పథకాలు పారదర్శకంగా అందుతున్నాయా లేదా అని లబ్దిదారులను అడిగి పార్టీ రూపొందించిన ప్రశ్నావళి పుస్తకంలో నమోదు చేసి వారింటికి స్టిక్కర్లు అంటిస్తున్నారు. మండల పార్టీ కన్వీనర్ మద్దిబోయిన వీరరఘు ఆధ్వర్యంలో జెడ్పీటీసీ మద్దిబోయిన కీర్తన,ఎంపిపి మేకల సుజాత, నాగులవరం సొసైటీ అధ్యక్షులు సుంకే మాల్యాద్రినాయుడు, ఎంపిటిసిలు, సర్పంచ్‌లు ఈ కార్యక్రమంలో పాల్గొంటున్నారు.

## పార్కిన్సన్స్ వ్యాధికి నివారణ లేదు



**నెల్లూరు ఏప్రిల్ 11, ప్రభాతవార్త–వైద్యం** చేతులు వణకడం, నడక వేగం తగ్గడం, మాట తడబడడం పార్కి న్సన్స్ వ్యాధి లక్షణాలని, ఈ వ్యాధికి నివారణ లేదని అపోలో సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి న్యూరాలజిస్టు డాక్టర్ బిందుమీనన్ పేర్కొన్నారు. మంగళవారం నగరంలోని చిల్డ్రన్స్ పార్కు సమీపంలో ఉన్న ఆ ఆసుపత్రిలో పార్కిన్సన్స్ దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పాత్రికేయులతో డాక్టర్ బిందుమీనన్ మాట్లాడుతూ పార్కిన్సన్స్ వ్యాధి మెదడకు సంబంధించిన వ్యాధన్నారు. ఈ వ్యాధి ఒకరి నుండి మరొకరికి సంక్రమించదన్నారు. ప్రధానంగా 60 ఏళ్ళుపైబడిన వారిలో ఈ లక్షణాలు ఎక్కువగా కనబడతాయన్నారు. ఎటువంటి కారణాలు లేకుండానే ఈ వ్యాధి వస్తుందన్నారు. ఈ వ్యాధి ఎందుకు వస్తుందనే దానిపై పరిశోధనలు జరుగుతున్నాయన్నారు. జన్యుపరంగా ఇది కేవలం 5శాతం వరకు మాత్రమే సంక్రమిస్తుందన్నారు. వ్యాధి లక్షణాలు గుర్తించిన తరువాత న్యూరాలజిస్టును సంప్రదిస్తే వారు పరీక్షించి, పార్కిన్సన్స్ కాదా అనేది నిర్ధారిస్తారన్నారు. మెదడుకు స్కాన్ తీసి ఇతర సంబంధిత రుగ్మతలు ఏమైనా ఉన్నాయా అని పరిశీలిస్తామని తెలిపారు. ఈ వ్యాధి ప్రాణాంతకం కాదన్నారు. డాక్టర్ సూచించిన మందులతో వ్యాధిని నియంత్రించవచ్చన్నారు. మందులతోపాటు ఫిజియోథెరపి, స్పీచ్‌థెరపీ, ఆక్యుపేషనల్ థెరఫీ, యోగా, కౌన్సిలింగు రిహాబిలిటేషన్, డ్యాన్స్‌థెరపీ లాంటి వాటితో వ్యాధి నియంత్రణకు ఉత్తమ చికిత్సలుగా అందుబాటులో ఉన్నాయని ఆమె వివరించారు. ఈ సమావేశంలో న్యూరాలజీ విభాగ డాక్టర్లు పాల్గొన్నారు.

## బలహీన వర్గాల ఆశాజ్యోతి




**నెల్లూరు ఏప్రిల్ 11, ప్రభాతవార్త–వైద్యం** బలహీనవర్గాల ఆశాజ్యోతి మహాత్మాజ్యోతిరావు పూలే అని భారతీయ జనతా పార్టీ జిల్లా అధ్యక్షుడు గుండ్లపల్లి.భరత్‌కుమార్, ఒబిసి మోర్చా జిల్లా అధ్యక్షుడు యాక సిరి. ఫణిరాజులు కొనియాడారు. మంగళవారం బిజేపీ ఒబిసి మోర్చా జిల్లా అధ్యక్షుడు ఫణిరాజు ఆధ్వర్యంలో మహాత్మాజ్యోతి రావు పూలే 197వ జయంతి సందర్భంగా భారీ ఎత్తున ర్యాలీగా వెళ్ళి మినిబైపాస్ రోడ్డులో ఉన్న ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా భరత్, ఫణిరాజులు మాట్లాడుతూ జ్యోతిరావు పూలే ఆశయాలను యువత పుణికి పుచ్చుకోవాలని పిలుపునిచ్చారు. సమాజంలో అజ్ఞానం, అస్పృస్యత, అంటరానితనం పెచ్చుమీరుతున్న రోజుల్లో అణగారిన వర్గాలవారికి చదువును చేసి బీసీల ఆత్మగౌరవాన్ని కాపాడిన మహనీయుడు పూలే అన్నారు. సామాజిక నేపథ్యంపై ఉద్యమించి కులవ్యవస్థను నిర్మూలించాలని కంకణం కట్టిన మహోన్నతవ్యక్తన్నారు. మొట్టమొదటగా బీసీకి వ్యక్తిని ప్రధానిగా చేసిన ఘనత బీజేపీదేనన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ ఓబీసీ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షుడు మొగరాల.సురేష్, కోసూరు.బాలయ్యగౌడ్, రవి, మిడతల.రమేష్, పెంచలప్రసాద్, కేవి.పెదరోశయ్య, మారం.క్రిష్ణ, కుడుముల.గిరికుమార్‌గౌడ్, గుంజి.కృష్ణ, కందికట్ల.రాజేశ్వరమ్మ, శిరిగిరి.సత్యనారాయణ, చిలకా.ప్రవీణ్,తిరకాం.శివ, ప్రసన్నలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్‌కి పూర్వవైభవం తెచ్చేందుకు కృషి చేద్దాం




**బుచ్చి ఏప్రిల్ 11 ప్రభాతవార్త** అన్ని వర్గాల ప్రజలు ఆనందంగా ఉండాలంటే కాంగ్రెస్ పార్టీకి పట్టం కట్టాలని రాష్ట్ర కాంగ్రెస్ వర్కింగ్ కమీటి అధ్యక్షులు షేక్ మస్తాన్‌వలి చెప్పారు.బుచ్చిరెడ్డిపాళెంలోని పద్మావతి కళ్యాణ మండపంలో జిల్లా అధ్యక్షులు చేవూరు దేవకుమార్‌రెడ్డి అధ్యక్షతన జరిగిన కోవూరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సమీక్షా సమావేశంలో ఆయన మాట్లాడుతు నరేంద్రమోడీ,అమితాషా లకు ఆదానీ బినామి అని విమర్శించారు. పార్లమెంట్‌లో రాహుల్ గాంధీ దెబ్బకు బయపడి ఆయనను లేని పోని కేసులలో ఇరికించి రెండు సంవత్సరాలు పార్లమెంట్‌కు రాకుండా చేశారని అన్నారు. 70 కోట్ల ప్రజల సంపద దేశంలో 10 కుటుంబాలలో ఉందని అన్నారు. రాష్ట్రంలో జగన్‌మోహన్‌రెడ్డి,కేంద్రంలో నరేంద్రమోడీ దిగిపోతే ప్రజలు ఆనందంగా ఉంటారని ఆయన స్పష్టం చేశారు.అనంతరం కాంగ్రెస్ పారీ జిల్లా అధ్యక్షులు చేవూరు దేవకుమార్‌రెడ్డి మాట్లాడుతు సంక్షేమం అనే పదానికి నిర్వచనం చెప్పింది కాంగ్రెస్‌పార్టీ అని అన్నారు. దేశంకోసం త్యాగాలు చేసిన కుటుంబం ఇందిరాగాంధీ కుటుంబం అని చెప్పారు. బ్యాంకుల్ని జాతీయ చేసిన ఘనత కూడా కాంగ్రెస్ పార్టీకి దక్కిందని అన్నారు. రాష్ట్రంలో జగన్‌మోహన్‌రెడ్డిపాలన పూర్తిగా విఫలమైందని అన్నారు. దేశ ప్రజలంతా కాంగ్రెస్ వైపు చూస్తున్నారని ఆయన తెలిపారు. దివంగతనేత వైఎస్ రాజశేఖర్‌రెడ్డి కాంగ్రెస్ పార్టీకి చెందిన వ్యక్తి అని ఆయన కాంగ్రెస్‌పార్టీలో సిఎంగా ఉన్న సమయంలోనే అనేక సంక్షేమపథకాలను అమలు చేశారని చెప్పారు.వైఎస్ఆర్ కాంగ్రెస్‌కి ఆయనకు ఎటువంటి సంబంధం లేదని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో భాగంగా కోవూరు నియోజకవర్గ కో ఆర్డినేషన్ కమీటిని ప్రకటించారు.ఈకార్యక్రమంలో పిసిసి ప్రధాన కార్యదర్శి రాంగోపాల్‌రెడ్డి ,శ్రీనివాసులురెడ్డి ,నెల్లూరు నగర అధ్యక్షులు ఉడతా వెంకట్రావ్,జిల్లా మహిళా అధ్యక్షురాలు లలితారెడ్డి, అల్లావుద్దీన్, మైనార్టీ నాయకులు చాన్‌భాషా, సోషల్ మీడియా కన్వీనర్ హుసేన్‌భాషా, నూర్జహాన్, పచ్చామధు, బుచ్చిరెడ్డిపాళెం మండల అధ్యక్షులు కిషోర్,ప్రసాద్,హరిరెడ్డి,
ఎన్ఎస్‌యుఐ జిల్లా అధ్యక్షులు మహేష్ ,పఠాన్ చాన్‌భాషా, మైనార్టీ మండలాధ్యక్షులు షేక్.షాకిర్,మహబూభాషా,బాబు,రమేష్,మహ్మద్, ఇందుకూరుపేట మండలాధ్యక్షులు ప్రతాప్‌రెడ్డి,ఎస్.కె అన్వర్‌భాషా,పలువురు కాంగ్రెస్ కార్యకర్తలు తదతరులు పాల్గొన్నారు.

## ఎస్పీని అభినందిస్తున్న ప్రసన్న



**నెల్లూరు, ఏప్రిల్ 11 ప్రభాతవార్త** జిల్లా ఎస్పిగా పనిచేసి బదిలీపై వెలుతున్న సిహెచ్ విజయరావుని మంగళవారం ఆయన క్యాంపు కార్యాలయంలో కోవూరు ఎమ్మెల్యే నల్లపరెడ్డి ప్రసన్నకుమార్‌రెడ్డి మర్యాదపూర్వకంగా కలిసి బోక్కేతో వీడ్కోలు పలికారు. జిల్లాలో మీరు చేసిన సేవలు నిలిచిపోయి ఉంటాయని ఆయన పేర్కొన్నారు.

## నేడు మా నమ్మకం నీవే జగనన్న కార్యక్రమం

వరికుంటపాడు,ఏప్రేల్11,ప్రభాతవార్తఃవరికుంటపాడులో బుధవారం జగనన్నే మాభవిషత్ మానమ్మకం నువ్వే జగన్ కార్యక్రమాన్ని నిర్వహించ నున్నారని జట్.పిటి.సి సభ్యుడు రావెళ్ళ నాగేంద్ర,మండల కన్వీనర్ అంద్రా బాలగురవారెడ్డి,సొసైటి అధ్యక్షులు కామేపల్లి వెంకటరత్నంలు తెలిపారు.బుధవారం సాయంత్రం 3.30గంటలకు జరుగునున్న కార్యక్రమానికి ఉదయగిరి నియోజకవర్గ పరిశీలకుడు మెట్టుకూరు దనుంజయరెడ్డి ముఖ్యఅతిధిగా పాల్గొంటారని అన్నారు.కావున మండలం పార్టీ నాయకులు, కార్య,కర్తలు,అభిమానులు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

## సచివాలయం 1 కన్వీనర్ల సేవలు అభినందనీయం



**కోవూరు ఏప్రిల్ 11 ప్రభాతవార్త** కోవూరులోని వైసిపి పార్టీ కార్యలయంలో మంగళవారం జగనన్నే మా భవి ష్యత్తు కార్యక్రమానికి సంబంధించి ప్రజాభిప్రాయ సేకరణ పూర్తి చేసిన పుస్తకాలను సచివాలయ కన్వీనర్ కె రాకేష్‌రెడ్డి వాటిని రా ష్ట్ర వ్యవసాయ సలహామండలి సభ్యులు నిరంజన్‌బాబురెడ్డి,ఎఎంసి చైర్మన్ రాధా కృష్ణారెడ్డి,మండల ప్రచారకమీటి అధ్యక్షులు అనూప్‌రెడ్డి ద్వార మండల సచివాలయ కన్వీనర్ ప్రసాద్‌కు అందజేశారు.ఈ సందర్బంగా వారు మాట్లాడుతుమండలంలో మొట్టమొదటిగా ఈ కార్యక్రమాన్ని పూర్తి చేసిన కోవూరు సచివాలయ 1 కన్వీనర్లకు,గృహసారదులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నామని అన్నారు.ఈకార్యక్రమంలో జడ్‌పిటిసి సభ్యురాలు కె శ్రీలత,మండల పరిషత్ ఉపాధ్యాక్షులు ఎస్.నరసింహులురెడ్డి,సర్పంచ్‌లు వై.విజయ,వై .లక్ష్మీకుమారి,శివాలయం చైర్మన్ సురేష్,మండల రైతు విభాగం అద్యక్షులు బి శ్రీదర్, విద్యా విభాగం అద్యక్షులు ఎన్ .సాయి,తదితరులున్నారు.

## బిజెపి జిల్లా ఉపాధ్యక్షురాలుగా పద్మావతి శ్రీదేవి



**కావలి, ఏప్రిల్ 11 ప్రభాతవార్త** భారతీయ జనతా పార్టీ శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా మహిళా ఉపాధ్యక్షురాలుగా కావలి శ్రీసేవా సమితి వ్యవస్థాపక అధ్యక్షురాలు పద్మావతి శ్రీదేవిని నియమించారు. కావలి రాజకీయాలలో ఫైర్‌బ్రాండ్‌గా పేరుతెచ్చుకున్న పద్మావతి శ్రీదేవి బిజెపి కావలి నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేయాలని అధిష్టానాన్ని కోరినట్లు ఆమె తెలిపారు. టిడిపి జిల్లా ఆర్గనైజింగ్ కార్యదర్శిగా పనిచేశారు కూడా. 2019లో బిజెపిలో చేరారు. నాటి నుంచి నేటి వరకు ఆమె పార్టీ కార్యక్రమాలలో చురుకుగా పాల్గొంటూ పార్టీ పెద్దల మన్ననలు పొందారు. ఎంతో మందిని బిజెపి పార్టీలో చేర్పించారు. బిజెపి మహిళా రాష్ట్ర అధ్యక్షురాలు నిర్మలా కిషోర్, బిజెపి జిల్లా అధ్యక్షులు గుండ్లపల్లి భరత్‌కుమార్ యాదవ్, జిల్లా మహిళా అధ్యక్షురాలు రాజేశ్వరిల సూచనల మేరకు ఆమె కార్యక్రమాలలో పాల్గొంటూ స్వీయ నిధులు వెచ్చిస్తూ ప్రత్యేకతను చాటిచెబుతున్నారు. వైసిపి పార్టీ పోకడలను ఎప్పటికప్పుడు వ్యతిరేకిస్తూ ప్రజలకు అవగాహన కల్పించారు. కావలి పట్టణంలో ప్రముఖ డాక్టర్ వెంకట రమణ సతీమణి పద్మావతి శ్రీదేవి రాజకీయాలలో సంచలన మహిళా నేతగా ధైర్యంగా ముందుకు వెళుతూ ప్రత్యేకతను చాటిచెబుతున్నారు. బిజెపి జిల్లా మహిళా ఉపాధ్యక్షురాలుగా పద్మావతి శ్రీదేవిని నియమించడంతో మంగళవారం పలు రంగాలకు చెందిన ప్రముఖులు అభినందనలు తెలిపారు.

## పూలే గొప్ప సంఘ సంస్కర్త




**కందుకూరు,ఏప్రిల్11,ప్రభాతవార్త** శ్రీమహాత్మా జ్యోతిరావు పూలే 196వ జయంతి వేడుకలు వైసీపీ కార్యాలయంలో నిర్వహించారు.శాసనసభ్యుడుమానుగుంట మహీధర్‌రెడ్డి జ్యోతిరావు పూలే చిత్రపటానికి పూలమాల వేసి నివాళ్లు అర్పించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ వెనకబడిన బడుగు,బలహీన వర్గాలకు హక్కులు,మహిళా అభ్యున్నతి కోసం కృషి చేశారనిచెప్పారు.కులపరమైన వివక్షలు,అన్యాయాలను రూపుమాపడానికి తన జీవితాన్ని ధారబోసిన మహాత్ముడు జ్యోతిరావు పూలే అన్నారు.వైసీపీ నేతలతో పాటు బీసీ,ఎస్సీ,ఎస్టీ,మైనార్టీల నాయకులు పాల్గొన్నారు.

## గృహాలను లబ్ధిదారులకు అందజేస్తున్నాం



**కందుకూరు,ఏప్రిల్11,ప్రభాతవార్త** పట్టణ సమీపంలో జి+3 గృహనిర్మాణం పూర్తి కావస్తున్నట్లు మున్సిపల్ కమీషనర్ మనోహర్ తెలిపారు.మంగళ వారం టిడ్కో చైర్మన్ జె.ప్రసన్నకుమార్ పరిశీలించారు.మున్సిపల్ సిబ్బందితో కలిసి గృహనిర్మాణ సముదాయాన్ని వివరాలను అడిగి తెలుసుకున్నారు.పనుల పురోగతిపై చర్చించారు.నిర్ణీత కాలవ్యవసధిలో ఇళ్ల నిర్మాణం పూర్తి చేసి లబ్ధిదారులకు అందజేస్తామని చైర్మన్ ప్రసన్నకుమార్ తెలియజేశారు.1408గృహాలు నిర్మించినట్లు చెప్పారు. ప్రస్తుతం లబ్ధిదారులకు రిజిస్ట్రేషన్లు చేస్తున్నట్లు వెల్లడించారు.ఆయన వెంట మున్సిపల్ సిబ్బంది,ఇంజనీరింగ్ అధికారులు,పట్టణ ప్రణాళికా సిబ్బంది ఉన్నారు.

## అధికార దుర్వినియోగం చేస్తున్న సీతారామాంజనేయులు

**నెల్లూరు ఏప్రిల్ 11, ప్రభాతవార్త–వైద్యం** ఇంటెలిజెన్స్ చీఫ్ సీతారామాంజనేయులు అధికార దుర్వినియోగానికి పాల్పడుతున్నాడని అందులో ఎలాంటి అతిశయోక్తి లేదని నెల్లూరు రూరల్ నియోజకవర్గ ఎమ్మెల్యే కోటంరెడ్డి.శ్రీధర్‌రెడ్డి ఆరోపించారు. మంగళవారం నగరంలోని కేవిఆర్ పెట్రోల్ బంకు సమీపంలో ఉన్న కోటంరెడ్డి.శ్రీధర్‌రెడ్డి కార్యాలయంలో సాయంత్రం 5గంటలకి విలేఖరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్బంగా శ్రీధర్‌రెడ్డి మాట్లాడుతూ రాజకీయ దళారిగా సీతారాంజనేయులు వ్యవహరిస్తున్నాడన్నారు. ఆ అధికారి ఉద్యోగులను, ఎమ్మెల్యేలను వేధించడం తప్ప ఇంకేమీ చేయడం లేదని విమర్శించాడు. ఉండవల్లి అరుణ్‌తో డిల్లీలో మాట్లాడించేందుకు ప్రయత్నాలు చేయిస్తున్నాడని వెల్లడించారు. ఈనాడు, మార్గదర్శి, రామోజీరావుని ఉండవల్లితో ఇవాళ, రేపు కానీ మాట్లాడబోతున్నాడన్నారు. వైసీపీ నేతల మాటలు డిల్లీలో వినడం లేదని, ఉండవల్లిని ట్రాప్ చేసి డిల్లీకి పంపిస్తున్నాడన్నారు. గత 20ఏళ్ళుగా ఉండవల్లికి నేను ఏకలవ్య శిష్యుడని, మీకు మంచి గౌరవం ఉంది. అరుణ్ మిమ్మల్ని సీతారామాంజనేయులు ట్రాప్ చేస్తున్నాడని అతని ట్రాప్‌లో ఇరుక్కోవద్దని శ్రీధరరెడ్డి ఉండవల్లిని కోరారు. రామోజీరావుని వేధిస్తే ఆయన మీకు లొంగుతాడని అనుకోవడం అవివేకమని కోటంరెడ్డి అన్నారు. దమ్ముంటే సాక్షి ఛానల్‌కి నన్ను పిలవండి, చర్చ పెట్టండి, ఈనాడు గురించి, రామోజీరావు గురించి మాట్లాడుతానని శ్రీధర్‌రెడ్డి సవాల్ చేశారు. మార్గదర్శిపై మీకు ఇన్ని వేధింపులు చేస్తుండడంలో ఆంతర్యం ఏమిటని ప్రశ్నించారు. ఒక్కరన్నా బాధితులు మీకు ఏవరికైనా పిర్యాదు చేశారాని సూటిగా ప్రశ్నించారు. ఫిర్యాదు చేసుంటే బహింరంగంగా తెలిపాలని సవాల్ విసిరారు. మార్గదర్శి కార్యాలయం వద్దకి వెళ్ళి తమ డబ్బులు ఇవ్వాలని డిమాండ్ చేస్తే పత్రికా ముఖంగా తెలియచేయాలన్నారు. సీతారామాంజనేయులు ఉలిక్కి పడకు, మీ రహస్య ప్రణాళిక నాకు ఎలా తెలిసిందో అని భయపడొద్దు అని, మీకు రాష్ట్రవ్యాప్తంగా నెట్‌వర్క్ ఉంటే నాకు నీ దగ్గరే నెట్‌వర్క్ ఉంది అది గుర్తుంచుకోమని ఆయన అన్నారు. నాకు సెక్యూరిటీ తగ్గించావ్, అనేకమందిని వేధింపులకు గురిచేశావ్, మీ బాగోతం ఇక సాగవని, మరో ఆరునెలల్లో మీ కథ ముగుస్తుందని శ్రీధర్‌రెడ్డి హెచ్చరించారు.

## కౌలు రైతు మృతిపై ఆర్.డి.ఒ విచారణ



**బిట్రగుంట,ఏప్రేల్11,ప్రభాతవార్తః**బోగోలు మండలం బిట్రగుంట పంచాయతీలోని పాతబిట్రగుంటలో మంగళవారం కావలి ఆర్.డి.ఒ శీనానాయక్ కౌలురైతు మృతిపై విచారణ నిర్వహించారు.పాతబిట్రగుంట గ్రామంలో ఇటీవల పరసు రమణయ్య అనే కౌలురైతు అకాల వర్షాలవల్ల తన పంట పూర్తిగ తడిసిపోయి నష్టపోయానని పురగుమందు సేవించి ఆత్మహత్య చేసుకున్న విషయం విధితమే ఆత్మహత్యకు దారితీసిన పరిస్తితులనుగూర్చి కుటుంభ సభ్యులతోను,ఆయా శాఖల అదికారులు ఇచ్చిన నివేదిక ఆధారంగ విచారణ చేపట్టారు.

## పూలే అందరికీ ఆదర్శం : ఎమ్మెల్యే విక్రమ్‌రెడ్డి



**ఆత్మకూరు,ఏప్రిల్11ప్రభాతవార్త:** సామాజిక తత్వవేత్త , సంఘసంస్కర్త మహాత్మ జ్యోతిరావ్ పూలే జీవితం అందరికీ ఆదర్శమని స్థానిక ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్‌రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం పట్టణంలోని మున్సిపల్ కార్యాలయంలో ఆత్మకూరు ఆర్‌డిఒ ఎస్.కరుణకుమారి, ఇతర ప్రజా ప్రతినిధులతో కలసి పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే విక్రమ్‌రెడ్డి మాట్లాడుతూ ఆరోజుల్లోనే విద్యకోసం జ్యోతిరావ్‌పూలే విశేష కృషి చేశారని, స్త్రీ విద్యను ప్రోత్సహించేందుకు తన భార్యను పాఠశాలకు పంపి ఉన్నత చదువులు చదివించారన్నారు. గాంధీజీ కంటే ముందుగా నే మహాత్మ అని అందరిచే నీరాజనాలు అందుకున్న గొప్ప వ్యక్తి జ్యోతిరావ్ పూలే అని ఆయన జీవితం అందరికీ ఆదర్శమని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## సబ్‌స్టేషన్ ముట్టడి



**మనుబోలు,ఏప్రేల్11,ప్రభాతవార్తః**పెంచిన విద్యుత్ చార్జీలను వెంటనే తగ్గించాలని తెలుగుదేశంపార్టీ మండల అధ్యక్షుడు గాలి రామకృష్ణారెడ్డి డిమాండ్ చేశారు.మండల కేంద్రమైన మనుబోలులో మంగళవారం ఉదయం ఎ.పి ట్రాన్స్‌కో సబ్‌స్టేషన్‌ను పెంచి విద్యుత్ చార్జీలకు నిరసనగ ధర్నాచేశారు. ఈసందర్భంగ గాలి రామకృష్ణారెడ్డి మాట్లాడుతు తమ నాయకుడు రాష్ట్ర పొలెట్‌బ్యూరో సభ్యుడు సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి ఆదేశాలమేరకు నిరసన ధర్నా చేపట్టినట్లు తెలిపారు.రాష్ట్రంలోవై.సి.పి ప్రభుత్వం వచ్చి నాలుగేళ్ళు పూర్తయితే ఇప్పటికి ఏడుసార్లు కరంటు చార్జీలు పెంచారని విమర్శించారు.ప్రజలపై 17వేలకోట్లు అదనపు భారం పడిందని ఆరోపించారు.అనంతరం రాష్ట్ర రైతు కార్యదర్శి రాయపాటి కిరణ్‌కుమార్ మాట్లాడుతు యూనిట్ 2.75 పైసలు కరంటు ధరవుంటే ఇతర రాష్ట్రాలనుండి 8.50పైసలకి కొనుగోలు చేయాల్సిన అవసరమేమిటని ఆయన ప్రశ్నించారు.ఆదానితో ప్రభుత్వం ఒప్పందం కుదుర్చుకున్నట్లు ఆరోపించారు.దేశంలో మన రాష్రంమనకు రాజదానిలేని రాష్ట్రంగా మారిందని అన్నారు.అనంతరం పార్టీ నాయకులు కార్యకర్తలు పెంచిన విద్యుత్ చార్జీలు తగ్గించాలని నినాదాలు ఇచ్చారు.అనంతరంఎ.ఇ రవికుమార్‌కు వినతిపత్రాలు అందజేశారు.ఈకార్యక్రమంలో టి.డి.పి నాయకులు తిరుపతి పార్లమెంటరీ కార్యదర్శి పచ్చిపాల రామిరెడ్డి,కనుపూరు కాలువ ప్రాజెక్టు కమిటి మాజి చైర్మన్ వర్దినేని మస్తాన్‌నాయుడు,పార్టీ నాయకులు వెడిచర్ల వెంకటరమణారెడ్డి,కరియావుల మధునాయుడు,శివుడు రాజాగౌడ్,సాని వెంకటరమణయ్య,వేళ్ళ యానాదినాయుడు, చేరెడ్డి కోదండరామిరెడ్డి,కలికి సుధీర్‌రెడ్డి,చింతల వెంకటేశ్వర్లు,చల్లగిరిచిట్టిబాబు,చల్లగిరి ప్రసాద్,పాల్గొన్నారు.

## జ్యోతిరావు పూలేకు జనసేన ఘననివాళి



**నెల్లూరు,ఫిబ్రవరి11 ప్రభాతవార్త–విద్య** మహాత్మ జ్యోతిరావు పూలే జయంతి సందర్బంగా మంగళవారం నగరంలోని స్దానిక మినిబైపాస్‌లోని పూలే దంపతుల విగ్రహానికి జనసేన జిల్లా అధ్యక్షులు మనుక్రాంత్ చెన్నారెడ్డి, నగర అధ్యక్షులు దుగ్గిశెట్టి సుజయ్‌బాబులు పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్బంగా జిల్లా అధ్యక్షుడు మాట్లాడుతు సమాజంలో సమమానతలు, సామాజిక రుగ్మతులు రూపుమాపేందుకు పూలే దంపతులు తుదిశ్వాస వరకు పోరాడారనాన్నరు. అలాగే మహిళలపై జరుగుతున్న అన్యాయాలను, అకృత్యాలను అరికట్టి, మహిళలు కూడా విద్యావంతులు కావాలని పూలే సతీమణి సావిత్రి బాయి చేసిక కృషి స్ఫూర్తిదాయకమన్నారు. యువత వారి ఆశయసాధనకోసం పాటుపడాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## తమ మద్దతురాలను ఊరునుండి వెలివేయటం సిగ్గుచేటు



**నెల్లూరు,ఏఫ్రిల్11 ప్రభాతవార్త–విద్య** నేటి ఆదునిక సమాజంలో కేవలం తమ పార్టీకి మద్దతుదారులుగా ఉన్నారనే కక్ష్యతో అక్రమ అభియోగాలు మోపి ఊరునుండి వెలివేసేందుకు ప్రయత్నించటం, ఇందుకు స్ధానిక ఎమ్మెల్యే సహకరించటం సిగ్గుచేటని జనసేన జిల్లా ప్రధానకార్యదర్శి గునుకుల కిషోర్ పేర్కొన్నారు. మంగలవారం నిర్వహించిన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఇందుకూరుపేట మండలం తంగిరాల వారి కండ్రిగ లో చిన్న వివాదం జరిగిందని, దీనిని సర్దిచెప్పాలిన పెద్దమనుషులు కేవలం వారు తమ జనసేన మద్దతుదారులనే కక్ష్యను మనస్సులో పెట్టుకుని ఎమ్మెలే య ప్రసన్నకుమార్‌రెడ్డి హుక్కుంతో ఊరునుండి వెలివేయటం దారుణమన్నారు. దీనిని తమ పార్టీతరపున తీవ్రంగా ఖండిస్తున్నా మన్నారు. స్దానిక నియోజకవర్గంలో గ్రావెల్, ఇసుక, అక్రమాలు తదితర అనేక సమస్యలతో ప్రజలు అల్లాడుతుంటే ఎమ్మెల్యే ప్రసన్న కేవలం ఓ చిన్న వివాధంలో అదికారులకుహుక్కుం జారిచేయటం సరైన పద్దతి కాదన్నారు. ప్రజలు ఓట్లు వేసి గెలి పించింది ప్రజలు సేవ చేయ్యాలనే కాని వారిని ఊర్లనుండి వెలివేయటానికి కాదన్నారు. రాష్ట్రంలో రాక్షస పాలన సాగుతుందని, రానున్న రోజుల్లో ప్రజలు వైకాపాకు సరైన గుణపాఠం చెప్పేందుకు సిద్దంగా ఉన్నా రన్నారు. ఇంటింటికి తిరిగి స్టిక్కర్స్ అంటిచే కార్యక్రమమే వైకాపాకు చిరవి కార్యక్రమం కానుందన్నారు. తమ మద్దతు దారులకు తాముఎల్లప్పుడు అండగానే ఉంటామన్నారు. అలాగే ప్రస్తుతం ఆ కుటుంబానికి తమ స్ధానిక నాయకులు గుడి హరిరెడ్డి అండగా నిలిచారన్నారు. ఏ కార్యకర్తకు కష్టం వచ్చిన్నా తాము అండగా ఉంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రశాంత్‌గౌడ్, రాజేక్, కాంధర్, తదితరులు పాల్గొన్నారు.

## వేసవిలో అప్రమత్తంగా ఉన్నండి



**చేజర్ల ,ఏప్రిల్11ప్రభాతవార్త:** వేసవిపట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కిమ్స్ ఆసుపత్రి డాక్టర్ రమాదేవి పేర్కొన్నారు .మంగళవారం మాముడూరులో ఏర్పాటు చేసిన ఉచిత వైద్యశిబిరంలో ఆమె రోగులకు వైద్య పరిక్షలు నిర్వహించారు. ఈసందర్భంగా ఆమెమాట్లాడుతూ ఈ ఏడాది ఎండల తీవ్రత ఎక్కువగా ఉంటుందని అత్యవసర పరిస్థితుల్లో మినహా బయటకు వెళ్ళవద్దని ఆమె సూచించారు . మాముడూరులో జనరల్ వ్యాధులకు సంబంధించి 112మంది రోగులకు వైద్య పరిక్షలు నిర్వహించామన్నారు. ఉచితంగా మందులను అందజేసినట్లు ఆమెతెలిపారు. ఈకార్యక్రమంలో పిఆర్ఒ కిషోర్, వైద్యసిబ్బంది పాల్గొన్నారు.

## జడ్‌పీలో ఘనంగా జయంతి వేడుకలు



**నెల్లూరు అర్బన్,ఏప్రిల్11,ప్రభాతవార్త** మహాత్మ జో ్యతిబా పూలే 197వ జయంతి సందర్బంగా మంగళవారం ఉదయం నూతన జిల్లా పరిషత్ కార్యాలయం ప్రాంగణంలో ఏర్పాటు చేసిన మహాత్మ జ్యోతిబాపూలే చిత్రపటానికి జడ్‌పీ చైర్‌పర్సన్ అన్నం అరుణమ్మ, జడ్‌సీపీఈఓ బి.చిరంజీవి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.సమసమాజ స్థాపనకు కారణభూతులైన మహాత్మా జ్యోతిబా పూలే లాంటి మహనీయుల అడుగుజాడల్లో నడుచుకుంటూ వారి ఆశయాలను ముందు తరాలకు అందించాల్సిన బాధ్యత మనందరిపై ఉందని బీ.చిరంజీవి పేర్కొన్నారు.